

సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

బుధవారం 12 నవంబర్ 2025 పేజీలు 8


# పాత రిజర్వేషన్లతోనే పంచాయతీ పోరు





- జిల్లాలో మారనున్న బీసీ రిజర్వేషన్లు
- డిసెంబర్ రెండో వారంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే అవకాశం
- పార్టీ పరంగా 42% అమలుకు కాంగ్రెస్ పార్టీ నిర్ణయం
- ఆశావాహుల్లో ఉత్కంఠ

**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** బీసీ రిజర్వేషన్లపై గంపెడు ఆశలు పెట్టుకున్న 868 గ్రామ పంచాయతీల ఆశావాహుల ఆశలు అడియాశలయ్యాయి. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ బీసీ రిజర్వేషన్ ప్రక్రియతో ఆలస్యం అవుతుంది. తెలంగాణ సర్కార్ ఎన్నికల షెడ్యూల్ ప్రత్యేక జీవొతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రక్రియ విడుదల చేయటం.... కొత్త రిజర్వేషన్ల ఆధారంగా ఎన్నికల సంఘం స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయడం చకా చకా జరిగిపోయాయి. ప్రాదేశిక ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ కూడా జిల్లాలో ప్రారంభించిన సంగతి తెలిసిందే.అయితే అదే రోజు మధ్యాహ్ననికి హైకోర్టులో దాఖలైన పిటిషన్ ఆధారంగా బీసీ రిజర్వేషన్లపై కోర్టు ఎన్నికలను నిలిపివేయాలని ఆదేశిం చింది. ఈ విషయమై రెండు మూడు రోజుల్లో క్యాబినెట్ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. కాగా ఇప్పటికే పల్లెల్లో పరిపాలన వ్యవస్థ కుంటుబడిపోయింది. దీంతో ఎలాగైనా స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని తెలంగాణ సర్కార్ నిర్ణయించింది. ప్రభుత్వం న్యాయపరమైన సమస్యలు తలెత్తకుండా పాత రిజర్వేషన్ల ప్రకారం డిసెంబర్ రెండో వారంలోగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రంగం సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. ఈ ప్రక్రియ లో బీసీలకు పార్టీల పరంగా 42 శాతం ఇచ్చే అంశంపై త్వరలోనే క్యాబినెట్లో చర్చించి నిర్ణయం (మిగతా వార్త 2వ పేజీలో)

# విద్య ద్వారానే ప్రజల్లో చైతన్యం

## మౌలానా అబుల్ కలాం ఆశయాలు సాధించాలి

## జిల్లా కలెక్టర్ తేజేస్ నందలాల్



**సూర్యాపేట ప్రతినిధి, మేజర్ న్యూస్:** విద్య ద్వారా ప్రజలలో చైతన్యం తెచ్చేందుకు మౌలానా అబుల్ కలాం ఆజాద్ కృషి చేశారని జిల్లా కలెక్టర్ తేజేస్ నంద్‌లాల్ పవార్ అన్నారు. మౌలానాఅబుల్ కలాం ఆజాద్ ఆశయాల కనుగుణంగా ఉన్నత విద్య ను అభ్యసించే వారి సంఖ్య పెరగాల్సిన అవసరం ఉందని అన్నారు. మౌలానా అబుల్‌కలాం ఆజాద్ 137 వ జయంతి సందర్భంగా మంగళవారం సూర్యాపేట సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశానికి మొట్టమొదటి విద్యాశాఖ మంత్రిగా, స్వతంత్ర సమరయోధుడుగా సేవలందించారని కలెక్టర్ అన్నారు. ఆనాటి పరిస్థితుల దృష్ట్యా బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా
(మిగతా వార్త 2వ పేజీలో)

# ధాన్యం సేకరణ పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్**



వానాకాలం ధాన్యం సేకరణ పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు.మంగళవారం ఆమె ధాన్యం సేకరణ పై సంబంధిత శాఖల అధికారులు, తహసిల్దార్లు , మండల వ్యవసాయ అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.జిల్లా యంత్రాంగం ధాన్యం సేకరణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, నవంబర్ తోపాటు, డిసెంబర్ మొదటి వారం వరకు జిల్లాలో కొనుగోలు కేంద్రాలకు పెద్ద ఎత్తున ధాన్యం వచ్చేందుకు అవకాశం ఉన్నందున దీనిని దృష్టిలో ఉంచుకొని ధాన్యం సేకరణ లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలని అన్నారు. ధాన్యం సేకరణలో అక్రమాలకు పాల్పడిన, నిర్లక్ష్యం వహించిన కఠిన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. ప్రత్యేకించి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్చార్జీలు పూర్తి అప్రమత్తంగా ఉండాలని, కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని తక్షణమే తేమశాతాన్ని పరిశీలించి 17% తేమ వచ్చిన వెంటనే తాలు,తరుగు వంటివి లేకుండా నాణ్యత ప్రమాణాలతో ఉంటే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలన్నారు. ఈ క్రమంలో కొనుగోలు కేంద్రాలలో అవసరమైన (మిగతా వార్త 2వ పేజీలో)

# గణిత ఉపాధ్యాయుడుగా మారిన జిల్లా కలెక్టర్

## విద్యార్థులతో కలిసి భోజనం చేసిన కలెక్టర్ హనుమంతురావు

## విద్యార్థులు ఇష్టపడి చదివి ఉత్తమ ఫలితాలను సాధించాలని సూచన



**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:**

భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో మంగళవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ హై స్కూల్ లో మధ్యాన్న భోజనం అమలు లో భాగంగా జిల్లా కలెక్టర్ హనుమంత రావు ఆకస్మిక తనిఖీ చేశారు. తానొక జిల్లా కలెక్టర్ అనే భావన లేకుండా విద్యార్థులతో కలిసి తాను విద్యార్థి గా వారి తో కలిసి క్యూ లైన్ లో నిల్చొని విద్యార్థిలతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు.. జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన బడిబాట కార్యక్రమం చేపట్టడం జరిగిందని అందులో భాగంగా పోచంపల్లి లోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో మధ్యాన్న భోజనం లో విద్యార్థుల కోసం వండిన ఆహార పదార్థాలను పరిశీలించారు. మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారపెడుతున్నారు లేదా అనిపరిశీలించారు. విద్యార్థులతో కలిసి లైన్‌లో భోజనంచేస్తూ విద్యార్థులను స్కూల్ లో ఉన్న సమస్యలపై ఆరా తీశారు. మధ్యాహ్న భోజన నిర్వాహకులు చేసిన వంట బాగుందన్నారు. మెనూ పాటి స్తూ మంచి రుచికరమైన భోజనం వండుతున్న మధ్యాహ్న భోజనం నిర్వాహకులను ఆయన అభినందించారు.విద్యార్థులు కోరిన విధంగా స్కూల్ లో సరిపోను టాయిలెట్ సరిగా లేవని కలెక్టర్ కు చెప్పడం జరిగింది.అలాగే నీటి సౌకర్యం సరిగా లేక ఇబ్బందులు పడుతున్నామని తెలిపడం తో కొత్త టాయిలెట్ లు నిర్మించడంతో పాటు, (మిగతా వార్త 2వ పేజీలో)

# మొక్కుబడి కళ్యాణాలు.. ముక్కు పిండి వసూలు..

**కనగల్, మేజర్ న్యూస్:** మండలంలోని ధర్వేశిపురం శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తుల నుంచి ఆలయ సిబ్బంది, పూజారులు ముక్కు పిండి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు. అమ్మవారి దర్శనం దగ్గర నుంచి కుంకుమ అభిషేక ప్రత్యేక పూజల వరకు అందిన కాడికి దండుకుంటున్నారు. నాసిరకం పూజ సామాగ్రిని భక్తులకు అంటగడుతున్నారు. అధిక ధరలకు విక్రయిస్తూ భక్తులను నిలువు దోపిడీ చేస్తున్నారు. వాహన పూజల వద్ద టికెట్లు ఉన్నప్పటికీ అదనపు రుసుం వసూలు చేస్తూ భక్తుల జేబులను ఖాళీ చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇదిలా ఉంటే ఎన్నారైలు, అజ్ఞాత భక్తులు వెండి బంగారు వస్తు, ఆభరణాలు అందజేయగా కొన్ని లెక్క చూపి మరికొన్నిటిని పక్కదారి పట్టిస్తున్నట్లు ఆరోపణలువ్యక్తం అవుతున్నాయి.మొక్కుబడి కళ్యాణాలకు సమయ పాలన పాటించడం లేదు.. భక్తుల నమ్మకాలను దెబ్బతీస్తూ ఇష్టానుసారంగా ఆలయ సిబ్బంది వ్యవహరిస్తున్నారు. మొక్కుబడి కళ్యాణాలను జరిపించే భక్తుల నుంచి అర్చకులు 10 నుంచి 15000 వేల రూపాయలను అదనంగా వసూలు చేస్తున్నారని భక్తులు వాపోతున్నారు. ఇటీవల ఇన్చార్జి ఈవోగా అంబటి నాగిరెడ్డి బాధ్యతలు చేపట్టిన నాటినుంచి ఆలయ అభివృద్ధి కుంటుపడిందని భక్తులు ఆరోపిస్తున్నారు. ఆలయం వద్ద కనీస సౌకర్యాలు అటు ఉంచి వసూలు అధికమైనట్లు



భక్తులు చెబుతున్నారు. ఇన్చార్జి ఈవోను తక్షణమే తొలగించి రెగ్యులర్ ఈవోకు బాధ్యతలను అప్పగించాలని పలువురు భక్తులు డిమాండ్ చేస్తున్నారు.

## విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిపై కేసు నమోదు

**గుర్రంపోడ్, మేజర్ న్యూస్:** గుర్రంపోడ్ పోలీసు వారు రాత్రి పార్లపల్లి గ్రామంలో పెట్రోలింగ్ చేస్తున్న సమయంలో పార్లపల్లి గ్రామానికి చెందిన మంటిపల్లి శేఖర్ తండ్రి లింగయ్య అనే వ్యక్తి మద్యం సేవించి పబ్లిక్ న్యూసెన్స్ చేస్తుండగా ఎందుకు అలా చేస్తున్నావు అని పోలీసు వారు అడగగా వారితో దురుసుగా ప్రవర్తించి మరియు వారి విధులకు ఆటంకం కలిగించినందుకు మట్టిపల్లి శేఖర్ పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించనైనది. కావున ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగుల వారి విధులకు ఆటంకం కలిగించిన మరియు దురుసుగా ప్రవర్తించిన చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకొనబడతాయన్నారు.

## ప్రభుత్వ హాస్పిటల్ పై ప్రైవేట్ ల్యాబ్ పాగా...!



**మర్రిగూడ, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో నిర్మించిన కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నిరుపేదలకు ఎంత ఉపయోగపడుతుందో అదే స్థాయిలో ప్రైవేట్ ల్యాబ్ లకు మంచి కాసుల వర్షాన్ని కురిపిస్తుందని చెప్పొచ్చు. ప్రభుత్వ హాస్పిటల్ ల్యాబ్ లో ఒకేరోజు అన్నీ రకాలకు సంబంధించిన పరీక్షలు చేయరు. జిల్లా కేంద్ర ఆస్పత్రి నిర్ణయించిన ప్రకారం ఒకరోజు కొన్ని ఉంటే మరికొన్ని తర్వాత రోజు ఆ పరీక్షలు ఉంటాయి. టోటల్ ప్రొఫైల్ అనేది వారంలో ఒకేసారి ఉంటుంది. మిగతా రక్త పరీక్షలు రోజు తర్వాతి రోజు ఉండే అవకాశం ఉంటుంది. ఇదే అదునుగా రోగులకు మిస్ కమ్యూనికేషన్ చేస్తూ అక్కడ ప్రైవేటు ల్యాబ్ లో ఉన్నాయి. మీరు అక్కడికి వెళ్ళండి అంటూ చెప్పడంతో నిరుపేదలు ప్రైవేటు ల్యాబ్ లను తప్పనిసరి పరిస్థితుల్లో ఆశ్రయించి డబ్బులను ఖర్చు చేస్తున్న పరిస్థితి నెలకొంది. సీబీపీ వంటి పరీక్షలు అయితే పేషెంట్ కండిషన్ బట్టి టెస్ట్ ఫలితాలు డాక్టర్ అదే రోజు చూడాల్సి ఉంటుంది. కానీ మిగతా కొన్ని పరీక్షల విషయంలో కూడా అదే జరుగుతుందని సమాచారం. ప్రభుత్వ ఆసుపత్రిలో ఒకరు ప్రైవేట్ ల్యాబ్ పర్సన్ కు శాంపుల్ ఇవ్వడంలో ఆంతర్యం ఏంటి.. రోగికి మీరు రేపు రండి ఇక్కడే పరీక్షలు నిర్వహిస్తారనేది చెప్పొచ్చు కానీ నిజానికి అలా జరుగుతుందా. ప్రైవేట్ ల్యాబ్ కి సంబంధించిన వ్యక్తులే నేరుగా ప్రభుత్వ హాస్పిటల్ కి వచ్చి శాంపుల్ కలెక్ట్ చేసుకుని వెళు న్నారంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. పోనీ ప్రైవేట్ ల్యాబ్ లో తక్కువ ధరకు ఉన్నాయంటే అది లేదు. వంద రూపాయలు మొదలుకొని టెస్టులను బట్టి రోగుల నుండి డబ్బులు గుంజుతున్నారు. ర

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం



చౌటుప్పల్, మేజర్ న్యూస్ : చౌటుప్పల్ పట్టణ పరిధి తంగడపల్లి గ్రామంలోనీ నిరుపేద కుటుంబానికి చెందిన మహమ్మద్ హమీద్ తండ్రి నిజాముద్దీన్, ఇటీవల ప్రమాద వశాత్తు, తీవ్రంగా గాయపపడ్డారు.ఈ విషయమును తెలుసుకున్న ఆల్ నూర్ బైతుల్ మాల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో, సొసైటీ అధ్యక్షులు సయ్యద్ వహీదుద్దీన్, సొసైటీ తరఫున గాయపడిన కుటుంబానికి 12వేల రూ.లను మంగళవారం అందజేశారు.ఈ కార్యక్రమంలో కోశాధికారి కమురుద్దీన్, ఇమామ్ మీర్ షాహిద్ హలీ, సయ్యద్ ఇబ్రహీంపాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి ఆటలపై శ్రద్ధచూపాలి



**తుర్కపల్లి, మేజర్ న్యూస్:** ప్రతి విద్యార్థి ఆటలపై చుపాలని తుర్కపల్లి ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ ఏ.శోభారాణి అన్నారు.అక్టోబర్ నెల అక్టోబర్ నెల 19 నుండి 21 వరకు సంగారెడ్డి జిల్లాలో జరిగిన 19 సంవత్సరాల లోపు బాల బాలికల వాలీబాల్ టోర్నమెంట్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు కుమారి అంజలి ఎంపిక అయిందని కళాశాల ప్రిన్సిపాల్ అభినందనలు తెలియజేశారు.ఈ ఎంపికైన క్రీడాకారినికి మోడల్ స్కూల్ అధ్యాపక బృందం రవాణా ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు.ఈ ఎంపికైన క్రీడాకారిని ఈనెల 13 నుంచి 17 వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని నర్సింగాపూర్ లో జరిగే 69వ జాతీయస్థాయి 19 సంవత్సరాల లోపు బాలికల టోర్నమెంట్లో పాల్గొంటుందని కళాశాల పిడి రమేష్ రెడ్డి తెలిపారు.

## త్వరలో బీకుమ్మర్ల బహిరంగ సభ



**భువనగిరి ప్రతినిధి,మేజర్ న్యూస్ :** యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని 17 మండలాల కుమ్మరులను ఏకం చేస్తూ త్వరలో భారీ స్థాయిలో కుమ్మర్ల బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏడుకొండల వెంకటేశం ప్రకటించారు.రాష్ట్ర అధ్యక్షుడు నడికుడి జయంతి రావు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్కాజిగిరి దయానంద్ నాయకత్వంలో జరగబోయే ఈ సభకు జిల్లా కమిటీలు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు ప్రారంభించినట్లు ఆయన తెలిపారు.యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు ఓరుగంటి గోపాల్,జిల్లా ప్రధాన కార్యదర్శి దరిపెల్లి ప్రవీణ్ కుమార్,జిల్లా కోశాధికారి తాడూరి ఆంజనేయులు సమక్షంలో అడ్డగూడూరు,మోత్కూరు మండలాలకు చెందిన 27 గ్రామాల కుమ్మరులతో కలిసి ఈ పిలుపుని ఇచ్చారు.రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏడుకొండల వెంకటేశం మాట్లాడుతూ కుమ్మరులు రాజకీయంగా చైతన్యం కావాలి.ప్రభుత్వం అందిస్తున్న పథకాలలో మన వృత్తిదారులకు సముచిత భాగస్వామ్యం రావాలి.బీసీ-‘బీ’ వర్గం నుండి బీసీ-‘ఏ’ వర్గంలో కుమ్మరులను చేర్చాలని ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. .ఈ అంశాలన్నింటినీ ప్రస్తావించడానికి,ప్రభుత్వం దృష్టిని ఆకర్షించడానికి ఈ బహిరంగ సభను నిర్వహిస్తున్నాం అన్నారు.ప్రతి గ్రామ స్థాయి నాయకుడు ప్రజా సమస్యలను ముందుకు తీసుకెళ్లి సంఘాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. సరాబోయే బహిరంగ సభను విజయవంతం చేయడానికి సంకల్పబద్ధంగా ముందుకు రావాలని నిర్ణయించారు.

## చిరు వ్యాపారాలు ట్రాఫిక్ రూల్స్ పాటించాలి



**తిరుమలగిరి మేజర్ న్యూస్:** తిరుమలగిరి పట్టణంలోని చిరు వ్యాపారాలు, తోపుడు బండ్ల వ్యాపారాలు ట్రాఫిక్ రూల్స్ తప్పకుండా పాటించాలని తిరుమలగిరి ఎస్సై సిహెచ్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ మున్వర్ అలీ తెలిపారు. మంగళవారం తిరుమలగిరి పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ అధికారులు, పోలీస్ అధికారుల సమక్షంలో వీధి వ్యాపారులు, చిరు వ్యాపారస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రాఫిక్‌కు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తిరుమలగిరి చౌరస్తా నుండి 100 మీటర్ల పరిధిలో ఎట్టి పరిస్థితుల్లోనూ చిరు వ్యాపారాలు నిర్వహించరాదని తెలిపారు.పైన పేర్కొన్న సూచనలను పాటించని వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, వ్యాపారాస్తులు, పోలీసులు పాల్గొన్నారు.

## శివాలయంలో ఘనంగా పడిపూజ



**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్:** నార్కెట్ పల్లి పట్టణంలో శివ స్వాముల ఆధ్వర్యంలో మంచినీళ్ళ బావి వద్ద శివాలయంలో మంగళవారం నాడు అంగరంగ వైభవంగా నిర్వహించిన దేవాలయ ప్రధాన పూజారి పుట్టపాక మురళీధర్ రావు ఆధ్వర్యంలోపడి పూజలో శివయ్య అభిషేకములు, పూజ కార్యక్రమాలు , అనంతరం సత్తయ్య దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వాములకు అన్న ప్రసాద దాత నార్కెట్‌పల్లి మండలం మాజీ జడ్పీటీసీ దూదిమెట్ల సత్తయ్య యాదవ్ అండాలు దంపతులు శివ భక్తులకు వితరణ చేశారు. గ్రామ పెద్దలు ప్రజలు, శివస్వాములు, భక్తులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

**కనగల్ మేజర్ న్యూస్:** మండలంలోని కనగల్ బ్రిడ్జి సమీపంలో ఆటో బైక్ ఢీ కొట్టిన ఒకరు మృతి చెందిన సంఘటన చోటు చేసుకున్నట్లు కనగల్ ఎస్సై మంగళవారం తెలిపారు. ఎస్సై రాజీవ్ రెడ్డి తెలిపిన వివరాల ప్రాకంర సోమవారం మధ్యాహ్న సమయంలో కనగల్ బ్రిడ్జి వద్ద ప్రయాణికులు ఆటో టీఎస్ జీరో ఫైవ్ యుఏ 7568 డ్రైవర్ పెద్దగోని మహేందర్ గౌడ్ అతివేగంగా నడుపుతున్న ఆటోను కొండమల్లేపల్లి వైపు వెళ్తున్న మోటార్ సైకిల్ ను ఢీకొట్టాడు. మోటార్ సైకిల్ పై వెళ్తున్న బాలుడు ఏ కుల రూఫస్ (10) తలకు, గతమ భాగాన తీవ్ర గాయాలు కావడంతో చికిత్స కు తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు ఎస్సై వివరించారు. మోటార్ సైకిల్ నడుపుతున్న మృతి తండ్రి ఏ కుల త్రివేణ కాళ్లకు తీవ్ర గాయాలు చికిత్స పొందుతున్నారు. మృతుడి తల్లి ఏకల సుమలత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ధాన్యం దిగుమతి ప్రక్రియను వేగవంతం చేయాలి

## జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్



**చిట్యాల,మేజర్ న్యూస్ః**ధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి రైసు మిల్లులోకి వచ్చే ధాన్యాన్ని రైస్ మిల్లర్స్ వేగంగా రైస్ మిల్లులో దించుకోవాలని జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం చిట్యాల పట్టణ పరిధిలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర రైస్ మిల్లును ఆకస్మిక%శీ%గా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిల్లుకు కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చే ధాన్యాన్ని వెంటనే దించుకునేలా రైస్ మిల్లర్లు చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యాన్ని దించుకునే ప్రక్రియ ఈ మిల్లులో ఆలస్యం అవుతుందని తమకు కంప్లైంట్ వచ్చిందని దానికి గల కారణాలను ఆయన తెలుసుకున్నారు. ఏదేమైనా ధాన్యం మిల్లులో దిగుమతి వేగవంతంగా జరిగేలా చేసి రైతులకు అన్నివిధాలా సహకరించాలని సూచించారు. అనంతరం భువనగిరి రోడ్డులో గల పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించిన రికార్డులను పరిశీలించి తేమశాతాన్ని సక్రమంగా పరిశీలిస్తున్నారా లేదా అనే విషయాన్ని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రైతులు ఇబ్బంది పడకుండా దాన్యం వేగవంతంగా కొనుగోలు చేయాలని సూచించారు. అనంతరం పట్టణ కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూభారతి రికార్డులను పరిశీలించారు. పెండింగ్ దరఖాస్తులు ఏవి ఉండకుండా వెంటనే పరిష్కారం చేయాలని సిబ్బందికి సూచించారు. ఆయనతోపాటు నల్గొండ ఆర్డీవో అశోక్ రెడ్డి ఉన్నారు. ఇంచార్జ్ తాసిల్దార్ బి. విజయ, సిబ్బంది ఉన్నారు.

## జాతీయ రహదారిపై ప్రైవేటు బస్సు దగ్ధం

### 29 మంది ప్రయాణికులు సురక్షితం

### ఫైర్ సిబ్బంది వచ్చే వరకే బస్సు పూర్తిగా దగ్ధం



**చిట్యాల, మేజర్ న్యూస్ః** చిట్యాల మండలం పిట్టంపల్లి గ్రామ శివారులో మంగళవారం తెల్లవారుజామున జాతీయ రహదారి 65 పై ప్రైవేట్ ట్రావెల్ బస్సు ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదానికి గురై పూర్తిగా దగ్ధమైంది. బస్సులో ప్రయాణించే 29 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. హైదరాబాద్ నుండి నెల్లూరు వెళ్తున్న విహారి ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు మొత్తం 29 ప్రయాణికులతో నెల్లూరు వెళుతుండగా చిట్యాల మండలంలోని పిట్టంపల్లి వద్దకు రాగానే బస్సు ఇంజన్లో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. వెంటనే అప్రమత్తమైన బస్సు డ్రైవర్ బస్సును ఆపి అందులోని ప్రయాణికులను అప్రమత్తం చేయడంతో ఒక్కసారిగా ఉలిక్కిపడి లేచి ప్రయాణికులు బస్సు నుండి బయటకు వచ్చారు. అ చిట్యాల పోలీసులకు సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన వారు సంఘటన స్థలానికి చేరుకొని ఫైర్ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. ఫైర్ సిబ్బంది సంఘటనస్థలానికి చేరుకోక ముందే బస్సుపూర్తిగా దగ్ధమైనట్లు సమాచారం.. ఈ ప్రమాదంలో ప్రయాణికులకు ఎవరికి ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు.

## ధర్వేశిపురం శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయానికి భక్తుల తాకిడి



**కనగల్ మేజర్ న్యూస్ః** మండలంలోని ధర్వేశిపురం శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయానికి మంగళవారం కొనసాగింది. అమ్మవారికి ఇష్టమైన రోజు మంగళవారం కావడంతో భక్తులు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి కుంకుమార్చనలు, అభిషేకాలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. మరి కొంతమంది భక్తులు శివుని విగ్రహం వద్ద కొబ్బరికాయలు కొట్టి మొక్కలు సమర్పించుకున్నారు. మరి కొంతమంది భక్తులు బోనాలతో వచ్చి డప్పు చప్పుల నడుమ ఆలయ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి ఇష్టమైన నైవేద్యం సమర్పించారు. కోరిన కోరికలు నెరవేరాలని ముడుపులు కట్టి ముక్కులు సమర్పించుకున్నారు. ఇదిలా ఉంటే భక్తులకు ఆలయ సిబ్బంది ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.

## రైతుల పాల బిల్లులను వెంటనే విడుదల చేయాలి



**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్ః** భారత జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా మండల అధ్యక్షుడు సమావేశం మంగళవారం యాదగిరిగుట్ట మండలంలో నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్ మాట్లాడుతూ,పాల బిల్లు వెంటనే విడుదల చెయ్యాలి ,అదే విధ్ధంగా లీటర్ పాల పై 5 రూపాయలు పెంచాలి, తడిసిన ధాన్యం కూడా ఏ గ్రేడ్ కిందే కొనుగోళ్లు చెయ్యాలని డిమాండ్ చేశారు.స్థానిక సంస్థల ఎన్నికలలో ఎక్కువ స్థానాలు బిజెపికి కైవసం చేసుకోవాలని, బూత్ స్థాయిలో పార్టీ బలోపేతం చేసి పార్టీ అభివృద్ధికి ప్రతి మండల అధ్యక్షులు కృషి చేయాలని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు: జేనేపల్లి శ్యాంసుందర్ రెడ్డి పట్నం శ్రీనివాస్ , పన్నలా చంద్ర శేఖర్ రెడ్డి ,వేముల నరేష్, జిల్లా ప్రధాన కార్యదర్శిలు కాదురీ అచ్చయ్య, కొప్పుల యాదిరెడ్డి, చందా మహేందర్ గుప్తా,జిల్లా కార్యదర్శిలు: కామిటికారి కృష్ణ, కృష్ణ తడిసిన మల్లారెడ్డి లక్ష్మీనారాయణ వైజయంతి,జిల్లా కోశాధికారి గుజ్జ సోమనర్సయ్య, కార్యాలయ కార్యదర్శి మంగు నర్సింహ రావు,సోషల్ మీడియా ఉదయ్,మీడియా సెల్ కన్వీనర్ ఆకు తోట రామకృష్ణ, కో కన్వీనర్- శంకర్ నాయక్ యాదగిరిగుట్ట పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్, యాదగిరిగుట్ట మండల అధ్యక్షురాలు శ్రీమతి గుంటిపల్లి మహేశ్వరీ ,వివిధ మండల అధ్యక్షులు, పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి మాలధారులకు అన్నప్రసాద వితరణ

**మునుగోడు,మేజర్ న్యూస్:**



మండలంలోని దుబ్బాకాల్వ గ్రామానికి చెందిన ముస్లిం యువకుడు షేక్ అబ్దుల్ అఖిల్ అయ్యప్ప మాలధారులకు చండూరు రోడ్లో ఉన్న అయ్యప్ప దేవాలయంలో మంగళవారం అన్నప్రసాద వితరణ నిర్వహించాడు. అయ్యప్ప మాలధారులు శబరిమలకు వెళ్లే క్రమంలో ఉపవాస దీక్షలో బాగంగా అబ్దుల్ అఖిల్ స్వయంగా అన్నప్రసాదం పంపిణీ చేసి మతసామరస్యానికి ఆదర్శంగా నిలిచాడు. ఈ కార్యక్రమంలో ఇడికోజు రామాచారి, శ్రీరామోజు మధు, శివ, గుత్తి రాజు, వీరాపురి జగన్ తది తరులు పాల్గొన్నారు.

## గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి



**గుండాల, మేజర్ న్యూస్ః** మండలంలో ఉన్న రైతులందరు తమ పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించుకోని సీజనల్ వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పశువుల ఆరోగ్యాన్నీ పరిరక్షించుకోవాలని పశువైద్యాధికారి డాక్టర్ యాకుబ్ అన్నారు, గుండాల మండలంలో వెల్మజాల గ్రామాల్లో పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన టీకాలు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు, కార్యక్రమంలో భాగంగా సుమారు 159 పశువులకు టీకాలు వేయడం జరిగింది అని తెలిపారు కార్యక్రమంలో పాల సెంటర్ చైర్మన్ ఎనగందుల యాదయ్య వి ఏ రాజు గోపాలమిత్రలు కిష్టయ్య , శ్రీను చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## గంజాయి డ్రగ్స్ పై విద్యార్థులకు అవగాహన



**గరిడేపల్లి, మేజర్ న్యూస్ః** ప్రజా కళాకారుడు బాధ నరసయ్య మంగళవారం రాయినిగూడెం గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలలో హెచ్ఎం నాగమణి ఆధ్వర్యంలో ప్రజా కళాకారుడు బాధే నరసయ్య ఆటపాట వినిపిస్తూ చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ఎంజాయ్ కోసం గంజాయి డ్రగ్స్ మనల్ని పెడదారి పట్టిస్తుందన్నారు. చెడు స్నేహాలకు పోకుండా మంచి అలవాట్లతో మంచి పౌరులుగా ఎదగాలని ఈ కార్యక్రమాన్ని చేస్తానని తెలిపారు పట్టుదలతో చదవాలి దేశభక్తి కలిగి ఉండాలి అని మీరు మంచిగా చదువుకొని ఎదిగితే మీరు మీ కుటుంబానికి ఈ దే దేశానికి పేరు తేవాలని వారు కోరారు విద్యార్థులకు మంచి అవగాహన కల్పించారు టీచర్స్ జానకి రెడ్డి , వెంక టేశ్వర్లు విజయనిర్మల, నరసింహారావు,శాంతి, శశికళ,రాంప్రసాద్ పాల్గొన్నారు.

## బాల్యవివాహాలను నిర్మూలించాలి సిడిపిఓ నోముల నిర్మల



**కనగల్, మేజర్ న్యూస్ః** నేటి బాలలే రేపటి పౌరులని, బాల్యవివాలను నిర్మూలించాలని సిడిపిఓ నిర్మల మంగళవారం కోరారు. మండలంలోని ధర్వేశిపురం అంగన్వాడి సెంటర్ 2 లో విద్యార్థులకు, అంగన్వాడీలకు, గర్భిణీ స్త్రీలకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాల్య వివాహాలను అరికట్టి సమాజంలో వారికి సముచిత స్థానం కల్పించాలన్నారు, బాల్య వివాహాలు, బాల కార్మికుల నిర్మూలన, పిల్లల అక్రమ దత్తతల పై అవగాహన కల్పించారు. అంగన్వాడిల ద్వారా గర్భిణీలకు, చిన్నారులకు పౌష్టికాహారం అందివ్వాలన్నారు. ఎలాంటి సంఘటనలు జరిగిన చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కు సమాచారం అందివాలన్నారు. కార్యక్రమంలో ధర్వేశిపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి, పంచాయతి కార్యదర్శి పద్మ, ఉపాధ్యాయులు అరుణ, కళావతి, అంగన్వాడి టీచర్లు అరుణ, జ్ఞానేశ్వరి, గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ మత్తు పదార్థాలు లేని జిల్లాగా తీర్చిదిద్దాలి

**భువనగిరి ప్రతినిధి మేజర్ న్యూస్**

కలెక్టరేట్ కార్యాలయంలో మంగళవారం అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ, భువనగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ కృష్ణమూర్తిఅన్ని విద్యాసంస్థల ప్రిన్సిపాల్, వైద్య ఆరోగ్య శాఖ, తదితర సంబంధిత విభాగాలతో కలిసి డ్రగ్స్ నిర్మూలన పై అదనపు కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా ఉండేందుకు వారికి ముందస్తు అవగాహన సదస్సులు నిర్వహించి డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతయుతంగా తమ వంతు కర్తవ్యాన్ని నిర్వహించాలని కోరారు.ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనారిటీ, అంగన్వాడీ కేంద్రాలు, తదితర సంక్షేమ వసతి గృహాలలో ప్రార్ధనా సమయాలలో డ్రగ్ నిర్మూలనపై ప్రతిజ్ఞ చేయించాలని,ప్రత్యేక నిఘా పెట్టి నిత్యం గమనిస్తూ ఉండాలని, సూచించారు. కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు డ్రగ్స్ కు అలవాటు పడితే జీవితం నాశనం అవుతుందని అవగాహన కల్పించాలన్నారు.మున్సిపల్ పరిధి, గ్రామపంచాయతీ పరిధిలలో గుడుంబా తయారీ, రవాణా, వినియోగం పై నిఘా పెంచి, చర్యలు తీసుకోవాలని అన్నారు.జిల్లా వ్యాప్తంగా డ్రగ్స్, మత్తు పదార్థాల వినియోగం పై జరిగే దుష్ పరిణామాలపై ప్రజల ప్రచారం కల్పించాలని సూచించాజిల్లాలో



గంజాయి రవాణా సరఫరా చేసిన వారిని గుర్తించి 7 కేసులు నమోదు చేయడం జరిగిందని అన్నారు.అన్ని విభాగాల సమన్వయంతో జిల్లాలో డ్రగ్స్, గుడుంబా, మాదకద్రవ్యాల నిర్మూలనకు కృషి చేయాలని ఆయన సూచించారు.ఈ సమావేశంలో జిల్లా అటవి శాఖ అధికారి పద్మజ, జిల్లా విద్యా శాఖ అధికారి సత్యనారాయణ,జిల్లా ఇంటర్మీడియట్ అధికారిని రమణి, ప్రిన్సిపల్స్ సంబంధిత అన్ని విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు గుంతలను చదును చేయించిన ప్రిన్సిపాల్



**మోత్కూర్, మేజర్ న్యూస్:** మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని సేక్రెడ్ హార్ట్ హైస్కూల్ సమీపంలో ఉన్న మెయిన్ రోడ్డు గుంతలుగా ఏర్పడి ప్రమాదకరంగా తయారై వాహనదారులకు ఇబ్బందులు కలుగుతున్న దృష్ట్యా మంగళవారం ఆ పాఠశాల ప్రిన్సిపాల్ ఫాదర్ తానయ్య అట్టి గుంతలను కంకర మిశ్రమము,మట్టితో చదును చేయించారు. వాహనాల వేగ నియంత్రణ కోసం స్కూల్ జోన్ బోర్డ్స్ కూడా ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా పలువురు ప్రిన్సిపాల్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆయిల్ పామ్ సాగుతో నికర ఆదాయం పొందాలి

**మునుగోడు,మేజర్ న్యూస్:**



ఆయిల్ పామ్ సాగుతో ప్రతి నెల నికర ఆదాయం పొందాలనిమునుగోడు ఉద్యానశాఖ అధికారి రావుల విద్యాసాగర్ రైతులను కోరారు.మంగళవారం మండల కేంద్రంలో ఉద్యాన శాఖ,పిఏసీఎస్ మునుగోడు పరిధిలోని రైతులతో ఆయిల్ ఫామ్ పంట పై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగు ఒక్కసారి నాటితే పంట దిగుబడి 4 వ సంవత్సరం నుండి మొదలై 35 సంవత్సరాల పాటు ప్రతి నెల ఆదాయం వచ్చే ఏకైక పంట ఆయిల్ పామ్ అని అన్నారు. మునుగోడు నియోజకవర్గంలో ఇప్పటికే దిగుబడులు కూడా ప్రారంభం అయ్యాయనీ, మన ప్రాంత నేలలు అనుకూలం కాబట్టి నీరు ఉన్న రైతులు ఆయిల్ పామ్ పంట వేయడానికి ముందుకు రావాలని కోరారు. ఆయిల్ ఫామ్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం200 రూపాయలు విలువ గల మొక్కలను కేవలం 20/- లకే ఆయిల్ పామ్ మొక్కను ఇస్తుందన్నారు. డ్రిప్ పరికరాలు కూడా ఎస్సీ ఎస్టీ రైతులకు 100%, బిసి రైతులకు 90%, మరియు ఓసీ రైతులకు 80% రాయితీ వస్తుందన్నారు. రైతులు పంట వేసిన తర్వాత ఈ ఆయిల్ పామ్ మొక్కలు పెంచినందుకు ఒక్కో ఎకరాకు 4,200/- రూపాయలను 4సంవత్సరాల పాటు ఇస్తుందన్నారు. కార్యక్ర మంలో మండల వ్యవసాయ అధికారి ఎస్.పద్మజ, మునుగోడు క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారినీ మౌనిక, పిఏసిఎస్ డైరెక్టర్ దుబ్బ గోపాల్ , మానిటరింగ్ అధికారి టీ.రేణుక, పాక్స్ సిఈఓపాలకూరి సుఖేందర్,సిబ్బంది నన్నూరి అశోక్ రెడ్డి,దుబ్బ పురుషోత్తం, స్వామినాద్, చంద్రశేఖర్,మునుగోడు పతంజలి ఫీల్డ్ అసిస్టెంట్ పాలకూరి స్వామి, హెచ్ఈఓ శ్రీను పాల్గొన్నారు.

## రేబిస్ వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలి




**రాజపేట,మేజర్ న్యూస్:** రేబిస్ వ్యాధిపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని మండల పశువైద్యాధికారి చంద్రారెడ్డి అన్నారు.నేమిల గ్రామం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం రేబిస్ వ్యాధి అవగాహన కార్య్ర కమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ చంద్రారెడ్డి మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం సుమారుగా 37 లక్షల మంది ప్రజలు కుక్క కాటుకు గురివుతున్నారని ,ప్రతి నిమిషానికి 7 మంది ప్రజలు కుక్క కాటుకు గురవుతున్నారని,రేబిస్ వ్యాధితో 15 సంవత్సరం వయసు గల పిల్లలుఎక్కువగా 30 నుంచి60 శాతం మంది కుక్క కాటుకు గురివుతున్నారన్నారు, ఈ వ్యాధి రాకుండా పెంపుడు జంతువులకు రేబిస్ వ్యాధి నిరోధక టీకాలు ప్రతి సంవత్సరం తప్పకుండ ఇప్పించాలన్నారు,కుక్క కరిచినపుడు గాయాన్ని శుభ్రమైన నీటి తో 20 నిమషాలు డెటాలు ద్రావణం తో కడిగి,దగ్గరలో వున్నా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ సలహా మేరకు టీకాలు వేయించు కోవాలన్నారు,ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మన్నెం శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పశువైద్య సిబ్బంది టీ. శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ఆరోగ్యంగా తిని బలంగా ఉండండి

**చౌటుప్పల్, మేజర్ న్యూస్ :**

పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకొని ఆరోగ్యంగా తిని బలంగా ఉండాలని ఉద్దేశంతో బ్లూ, రెడ్ డే లు నిర్వహిస్తునట్లు అన్నా మెమోరియల్ పాఠశాల చైర్మన్ చిన్నప్పరెడ్డి తెలిపారు.మంగళవారం పట్టణ కేంద్రంలోని హనుమాన్ నగర్ అన్నా మెమోరియల్ పాఠశాలలో శాంతి ప్రశాంతత అనే అంశాలపై బ్లూ,రెడ్ డే వేడుకలు నిర్వహించారు.ఈ సందర్బంగా విద్యార్థులు రంగుల ఆధారీత సాంస్కృతిక కార్యక్రమలు,పోటీలు, ఆటలు లతో ప్రదర్శన చేశారు.ఈ సందర్బంగా పాఠశాల చైర్మన్ మాట్లాడుతు.. ఈ కార్యక్రమలు విద్యార్థులల్లో సృజనాత్మకత వెలికి తీయడంలో తోడ్పాడుతుందనీ అన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల కృషిని అభినందించారు.

## అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ



**చౌటుప్పల్, మేజర్ న్యూస్ :**పట్టణ కేంద్రంలోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో నిత్యఅన్నప్రసాద వితరణలో భాగంగా మంగళవారం కొయ్యడ నర్సింహా-లక్ష్మమ్మ దంపతుల కొడుకులు వెంకన్న-పారిజాత,గాలయ్య-అనిత, శేఖర్-ప్రవళిక దంపతులచే అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో తూర్పునూరి నరసింహ గౌడ్, గురు స్వామి చెరుకు అశోక్ గౌడ్, కళ్లెం నాగరాజు గౌడ్, చేవగోని మహేష్ గౌడ్, మార్గం శేఖర్ యాదవ్, అందోజు సన్నిధి చారి,రాజు, శివ, తూర్పునూరి సాయిలు గౌడ్, ప్రధాన అర్చకుడు పదిరోజులు సంతోష్ కుమార్ శాస్త్రి పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ తోటలను సాగు చేయాలి



నాగారం, మేజర్ న్యూస్ఃవరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ తోటలను సాగు చేసి రైతులు అధిక ఆదాయం పొందాలని జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి తీగల నాగయ్య కోరారు. మంగళవారం మండల పరిధిలోని పణిగిరి,ఈటూర్ గ్రామాల్లో ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని రైతులను కలిసి ఆయిల్ పామ్ సాగు పైన రైతు అవగాహనా కల్పించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రస్తుతం మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్న అయిల్ పామ్ తోటలను సాగు చేసినట్లు అయితే రైతులు ఆర్థిక%శీ%గా అభివృద్ధి చెందవచ్చు అని అన్నారు.ఆయిల్ పామ్ తోటనాటిన నాలుగవ సంవత్సరం నుంచి దిగుబడి ప్రారంభమవుతుంది అని తెలిపారుఅంతర పంటల యాజమాన్యానికి ఒక ఎకరానికి రూపాయలు 200/- చొప్పున మొదటి నాలుగు సంవత్సరాలు ప్రోత్సాహకం గా డబ్బులు ఇవ్వబడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తుంగతుర్తి డివిజన్ ఉద్యాన అధికారిని ప్రమిత పతంజలి ఆయిల్ పామ్ మేనేజర్ వి శశి కుమార్, ఫీల్డ్ ఆఫీసర్ పి అశోక్,క్షేత్ర సహాయకులు భద్రాచలం,నాగరాజు, రమేష్, సందీప్ అశోక్,శివశంకర్, కరుణాకర్,లింగయ్య పాల్గొన్నారు.

## శ్రీ శిరిడి సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన కవిత



**చింతపల్లి, మేజర్ న్యూస్ః** చింతపల్లి మండల కేంద్రంలోని నెలకొన్న శ్రీ శిరిడి సాయిబాబా దేవాలయంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల .కవిత ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద బ్రాహ్మణులు ఆశీర్వదించారు. ఆలయ కమిటీ వాళ్లు ప్రత్యేకంగా సత్కరించి మేమెంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మంచికంటి .ధనుంజయ గుప్తా ,ఆలయ కమిటీ ట్రస్ట్ సభ్యులు తదితరులు ఉన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



**తుంగతుర్తి మేజర్ న్యూస్ః**మండల కేంద్రానికి చెందినసందు ఎల్లమ్మ కొద్దిరోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతూ చనిపోవడం జరిగింది . మృతురాలి కొడుకు చిన్ననాటి మిత్రులు, కాంగ్రెస్ పార్టీ మిత్రులు అందరూ కలిసి ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో కొండరాజు, ఉప్పుల రాంబాబు, పెండెం రామ్మూర్తి, ఎస్ కే హసేన్, గోపగాని వెంకన్న, ఎనగందుల అఖిల్, ఎండి అబ్దుల్,అక్కినపల్లి నరేష్, సందు రామ్మూర్తి, సందు వంశీ, ఎలగందుల మణికుమార్, తదితరమిత్రులు పాల్గొన్నారు.

# బీసీ డిక్లరేషన్లకు ప్రభుత్వం కట్టుబడి ఉండాలి

**హుజూర్ నగర్ టౌన్, మేజర్ న్యూస్:**బీసీల సామాజిక,ఆర్థిక, రాజకీయ భద్రతకు ప్రభుత్వం కట్టుబడి ఉండాలని బీసీ డిక్లరేషన్ అమలుకై ముఖ్యమంత్రి ప్రత్యేక చర్యలు చేపట్టాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బీసీ డిక్లరేషన్ కు రెండేళ్లు నిండిన సందర్భంగా సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ లో బీసీ హక్కుల సాధన సమితి ,జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే విగ్రహం ముందు నల్ల కండువాలతో నిరసన తెలిపిన అనంతరం ఆయన మాట్లాడుతూ. గత శాసనసభ ఎన్నికల సందర్భంగా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకటించి నేటికి రెండేళ్లు పూర్తయిందని ఆ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీల అమలు చేసేందుకు అఖిలపక్ష బీసీ సంఘాలతో ముఖ్యమంత్రి సమావేశం ఏర్పాటు చేసి సంఘ నాయకుల సూచనలతో బీసీల అభివృద్ధి కి చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు ధూళిపాళ శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీలను కేవలం ఓట్లు వేసే యంత్రాలుగానే పాలకులు పరిగణిస్తున్నారన్నారు. ఈకార్య క్రమంలో హుజూర్నగర్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ యల్లావుల రాములు, రైతు సంఘం జిల్లా ప్రధాన



కార్యదర్శి కంబాల శ్రీనివాస్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీను, బీసీ నేతలు ఛీకూరి అశోక్ మేకల సైదయ్య అమరారపు పున్నయ్య బత్తిని శ్రీనివాస్ గౌడ్ కొత్తూరి బ్రహ్మచారి కర్నే కృష్ణ శెట్టి శ్రీనివాస్ జక్కుల రమణ వేముల అఖిల్ రావినూతల ఇందిరమ్మ పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్నవారికి ఆపన్నహస్తం సీఎం సహాయనిధి



**మునుగోడు,మేజర్ న్యూస్:**ఆపదలో ఉన్నవారికి ఆపన్నహస్తం సీఎం సహాయనిధి అని ఓబిసి జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి బూడిద లింగయ్య యాదవ్ అన్నారు.మంగళవారం మండ లంలోని ఇప్పర్తి గ్రామానికి చెందిన పలువురు ఇటీవల దరఖాస్తు చేసుకున్న జావిని పద్మమ్మకు రూ.60వేలు పుల్కారం హేమలతకు రూ.60,000, పుల్కా రం లింగమ్మకు రూ.16500 లకు మంజూరైన సిఎంఆర్ఎఫ్ చెక్కులను వైద్య ఖర్చులు నిమిత్తం లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బొజ్జ మల్లయ్య, చీమల రాజుయాదవ్,బొజ్జ వెంకటేశ్వర్లు మద్ది చంద్రా రెడ్డి, బండ మీద లింగయ్య, కుంట్ల శేఖర్ రెడ్డి, పాసు కృష్ణ యాదవ్, కొండోజు సాయికుమార్, ఈరటి మల్లేష్ యాదవ్,గోలి యాదయ్య, కిరణ్ పాల్గొన్నారు.

## లెక్చరర్ పోస్టులకు దరఖాస్తుల స్వీకరణ



హుజూర్ నగర్, మేజర్ న్యూస్ టౌన్:కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం మఠంపల్లి త్రివేణి నగర్ లో గల పాఠశాల, కళాశాలలో పౌరశాస్త్రం ఆం గ్లం సబ్జెక్టులు బోధించుటకు జూనియర్ లెక్చరర్పోస్టు ఖాళీగాఉన్నట్లు ప్రిన్సిపల్ ఒగ్గు విజయ్ కుమారి సోమవారం విలేకరులకు తెలిపారు అర్హతలు బీఈడీ పూర్తయి ఉండాలి పీజీ క్వాలిఫై ఉం డాలితగిన సర్టిఫికెట్లు ఉన్నటు వంటిమహిళా అభ్యర్థుల నుండి ఈ నెల 12 లోపు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఆమె తెలిపారు అర్హత గల మహిళా అభ్యర్థులు దరఖాస్తులను కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లో సమర్పించవల సిందిగా ప్రిన్సిపాల్ విజయ్ కుమారి తెలిపారు.

## సిఐటియు జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి




**గరిడేపల్లి, మేజర్ న్యూస్:** ఈనెల 24 25 తేదీలలో సూర్యాపేటలో జరిగే సిఐటి యు జిల్లా నాలుగో మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి నెమ్మది వెంక టేశ్వర్లు కోరారు. మంగళవారం గరిడేపల్లి లో జరిగిన సభలో నెమ్మది వెంకటే శ్వర్లు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. కార్మికుల పరిరక్షణ కోసం పోరాడుతున్నది సిఐటియు అని అన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం దేశానికి స్వతంత్రం వచ్చినప్పటినుండి దేశానికి ఎంతో సంపద సృష్టించే లక్షలాదిమంది ఉద్యోగులు కల్పించిన ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా తన మద్దతుదారులైన కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నారని ఇన్సూరెన్స్ టెలికాం బ్యాంకింగ్ లాంటి రంగాల్లో ప్రవేట్ పెట్టుబడులు పెద్ద ఎత్తున ఆహ్వానించడం ద్వారా ప్రజల డబ్బుకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు. 29 రకాల కార్మిక చట్టాలను 2020లో పార్లమెంటులో బిల్లు పెట్టి రద్దుచేసి 4 డ్రైవర్ కోట్లను తెచ్చి కార్మికులకు శాపంగా మారారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు రాంబాబు ఉపాధ్యక్షులు శీలం శీను, ఎస్ కే యాకూబ్ ఈ మహాసభ లలిత సరిత సత్యమన్న అధ్యక్షతన జరిగినది ఈ కార్యక్రమంలో శ్రావణ్ మధు రామారావు మరియమ్మ బాలకృష్ణ సైదులు బొంత వెంకట్ రెడ్డి నాగరాజు యమ గాని వెంకటేశ్వర్లు లింగమ్మ పిట్ట సీతమ్మ చిలుక మరియమ్మ పాల్గొన్నారు.

## మెనూ తప్పక పాటించాలి..



**నూతనకల్, మేజర్ న్యూస్:**ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకంలో ప్రభుత్వ మెనూ ను తప్పక పాటించాలని ఎంపీడీవో సునీత కోరారు. మంగళవారం మండల పరిధిలోని తాళ్లసింగారం జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలలో మధ్యాహ్న భోజనం ను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు.అనంతరం ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రం ను సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు.నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు.ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి సుధాకర్,ఏఈఓ సాయి ప్రసాద్,అంగన్వాడీలు తదితరులు ఉన్నారు.

## ప్రజాకవి అందెశ్రీకి ఘన నివాళులు

**హుజూర్ నగర్ టౌన్, మేజర్ న్యూస్:**



హుజూర్ నగర్ పట్టణంలోని టౌన్ హాల్ నందు మంగళవారం ప్రజా కవి గాయకుడు అందెశ్రీ కి యువభారతి సాహిత్య సాంస్కృతిక కళా సమితి అధ్యక్షులు డాక్టర్ గుంటి పిచ్చయ్య అధ్యక్షతన అందెశ్రీ సంతాప సభ ఏర్పాటు చేసి ఘనమైన నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో స్పందన నాట్యకళామండలి అధ్యక్షులు కొట్టు బాబు ప్రధాన కార్యదర్శి ధూళిపాళ రామకృష్ణప్రసాద్ ప్రచార కార్యదర్శి గోపనబోయిన వెంకటేశ్వర్లు అన్నమయ్య భజన మండలి కన్వీనర్ ఆకుల రాము అనేక మంది కళాకారులు అందెశ్రీ అభిమానులు పాల్గొని ఘనమైన నివాళులు అర్పించారు.

## విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం పరిశీలన



**గుండాల, మేజర్ న్యూస్:** మండలంలోని సీతారాంపురం గ్రామంలో గ్రామస్తుల సహకారంతో భూమి ఖరీదు చేసి విద్యుత్ సబ్స్టేషన్ నిర్మాణం కోసం స్థలం కేటాయించారు. గుండాల ఏఈ నరసింహ ఆధ్వర్యంలో సీతారాంపురం గ్రామంలో ఉన్న ఖాళీ ప్రదేశాన్ని కన్స్ట్రక్షన్ అధికారులు సుధీర్ బాబు, కన్స్ట్రక్షన్ ఏ ఈ వెంకటేశ్వర్లు స్థలాన్ని పరిశీలించి భూమికి సంబంధించిన వివరాలను గుండాల ఏ ఈ నరసింహను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులు సహకరించినట్లయితే రెండు నెల లో నిర్మాణ పని పూర్తి చేసి రైతులకు నాణ్యమైన విద్యుత్ అందిస్తామని అన్నారు వీరితోపాటు కాంట్రాక్టర్ లింగయ్య కాల వెంకన్న ప్రభాకర్ రెడ్డి మోహన్ ఎల్ ఎం శేఖర్ తదితరులు ఉన్నారు.

## సీసీ రోడ్ పనులు ప్రారంభం



ఆలేరు,మేజర్ న్యూస్ : ఆలేరు రైల్వే అండర్పాస్ రోడ్డుకు బిటి రోడ్కు బదులుగా సీసీ రోడ్ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. శాశ్వత పరిష్కారంగా సీసీ రోడ్ ఏర్పాటు చేయాలని నిర్ణయించిన అధికారులు,అదనంగా రూ.30 లక్షల నిధులను మంజూరు చేయించారు.ఈ పనులను ఆలేరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు యం.ఏ. ఏజాస్ పర్యవేక్షిస్తున్నారు.

## క్షేత్రపాలకుడికి ఆకు పూజ



**యాదగిరి కొండ, మేజర్ న్యూస్:**యాదాద్రి పుణ్యక్షేత్రంలో మంగళవారం నిత్యారాధనలతో పాటు క్షేత్రపాలకుడైన ఆంజనేయ స్వామిని కొలుస్తూ ఆకు పూజ పర్వాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు.యాదాద్రి కొండ పై అనుబంధ శివాలయం చెంతన ఉన్న క్షేత్రపాలకుడు ఆంజనేయస్వామికి ఆకు పూజను ఘనంగా నిర్వహించారు. హనుమం తుడిని సింధూరంతో అలంకరించి అభిషేకించారు. తమలపాకులతో అర్చించి లలితాపారాయణం చేశారు. ఆంజనేయస్వామికి ఇష్టమైన వడపప్పు, బెల్లం, అరటి పండ్లను నైవేద్యంగా సమర్పించారు. ఈ పూజల్లో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు

## చిత్రపటానికి పూలమాలలు వేసిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** భారత స్వాతంత్ర సమరయోధుడు, బహుభాషా కోవిదుడు, దేశ విద్యారంగ పురోభివృద్ధికి కృషిచేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్ఫూర్తితో ముందుకెళ్లాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పిలుపునిచ్చారు. భారత దేశ మొదటి విద్యా శాఖ మంత్రి, మైనార్టీల అభివృద్ధికి ఎంతో కృషిచేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి, జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించు కొని మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు .ఈ సందర్భంగా కలెక్టర్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ భారతదేశ మొట్టమొదటి విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశ విద్యాభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని,ఆయన సమయంలోనే ఐఐటివంటి అత్యున్నత విద్యా సంస్థలను స్థాపిం చడం జరిగిందని తెలిపారు. అంతేకాక ఆయన భారతరత్న గ్రహీత అని,సకల భాషా కోవిదుడని, అరబిక్, ఇంగ్లీష్ ,ఉర్దూ, హిందీ, పర్షియా,బెంగాలీ వంటి భాషలలో మంచి ప్రావీణ్యం సంపాదించారని తెలిపారు. అందరితో సౌమ్యంగా మాట్లాడుతూ మృదుస్వభావిగా పేరు పొందారని, మైనార్టీల సంక్షేమానికి ఎంతో కృషి చేశారని చెప్పారు. వారి ఆశయాల కనుగుణంగా, వారి స్ఫూర్తితో జిల్లాలో విద్యాభివృద్ధికి కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, ఇంచార్జ్ డి ఆర్ ఓ వై.అశోక్ రెడ్డి,జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి విజయేందర్ రెడ్డి,డి ఈ ఓ భిక్షపతి, కలెక్టర్ కార్యాలయ ఏ ఓ మోతీ లాల్, మైనారిటీ పెద్దలుడాక్టర్ ఎం ఏ ఖాన్, సయ్యద్ హసన్,ఎం డి సలీం,ఎం ఏ రఫీ, ఉమర్ షరీఫ్, సయ్యద్ జాఫర్,బాబాజియఉద్దీన్,మసిఉద్దీన్, అహ్మద్ ఖలీమ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పోలీస్ సిబ్బంది విస్తృత తనిఖీలు



**సూర్యాపేట ప్రతినిధి, మేజర్ న్యూస్:** నిఢిల్లీలో జరిగిన బాంబు పేలుళ్ల నేపథ్యంలో జిల్లా ఎస్పీ నరసింహ పోలీస్ సిబ్బందిని అప్రమత్తం చేశారు. జిల్లాలో పోలీసు శాఖ భద్రత చర్యల్లో భాగంగా జిల్లా కేంద్రంతో పాటుగా హుజూర్నగర్, నేరేడుచర్ల తిరుమలగిరి, కోదాడ పట్టణ ప్రాంతాలతో పాటుగా జిల్లా సరిహద్దుల్లో మంగళవారం విస్తృత తనిఖీలు నిర్వహించారు. డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్ సిబ్బంది, స్పెషల్ పార్టీ పోలీసు, కొత్త బస్టాండ్, హైటెక్ బస్టాండ్ ప్రాంగణాలలో పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. బస్సులు నిలుపు ప్రాంగణాలను, దుకాణాలు బస్సులు, ప్రయాణికుల లగేజీ అనుమానిత వ్యక్తులను తనిఖీ చేశారు. జిల్లాలో మెరుగైన భద్రత కల్పించడం, డ్రగ్స్, గంజాయి లాంటి మాదకద్రవ్యాలు, నిషేధిత పదార్థాల అక్రమ రవాణా నిరోధించడం, కొత్త వ్యక్తుల కదలికలు నివారణ కోసం విస్తృతమైన ఈ తనిఖీలు నిర్వహించారు. గుర్తింపు నిర్ధారణ లేని వ్యక్తులకు, అనుమానితులు లాడ్జ్‌ల్లో వసతి ఇవ్వవద్దని ఎస్పీ కోరారు.

# పాఠశాలలు ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా విద్యాధికారి




**త్రిపురారం, మేజర్ న్యూస్:**త్రిపురారం మండలంలోని జడ్పీహెచ్ఎస్ పెద్దదేవులపల్లి ప్రాథమిక పాఠశాల పెద్దదేవులపల్లి తెలంగాణ మోడల్ స్కూల్ కంపసాగర్ ,కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయను జిల్లా విద్యాధికారి బొల్లారం భిక్షపతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల్ని సబ్జెక్టుల వారిగా పరిశీలించి ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి ప్రతి విద్యార్థి కూడా చదువులో వెనకబాటు ఉండకూడదని పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థి కి గుణాత్మకమైన విద్యను అందించాలని గైర్హాజరైన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని వివిధ సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థు పై ప్రత్యేక శ్రద్ధ వహించి వారిని అన్ని సబ్జెక్టులలో అన్ని నైపుణ్యాలు సాధించే విధంగా ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని పదవ తరగతి విద్యార్థులకు ఉదయం , సాయంత్రం జరిగే ప్రత్యేకతలలో అందరూ సకాలంలో హాజరు అయ్యేవిధంగా చూసి ఏ విద్యార్థి అయితే చదువులో వెనకబడి ఉన్నారో వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. గత సంవత్సరం జరిగిన ఇంటర్మీ డియట్ పరీక్షలలో మొదటి సంవత్సరంలో జరిగిన పరీక్షలలో ఉత్తీర్ణత శాతం తగ్గుదలపైరివ్యూ నిర్వహించారు. విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనము మెనూ ప్రకారం విద్యార్థులకు సరిపడా అందించాలని మెనూలో ఎట్టి పరిస్థితుల్లో వెనుకకు పోకూడదని విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించి మంచి నాణ్యమైన విద్యను అందించాలని ఆదేశించారు అదేవిధంగా కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో పదవ తరగతి విద్యార్థినిలతో ఇంటరాక్షన్ అయ్యి ప్రతి విద్యార్థిని కూడా మంచి మార్కులు సాధించే విధంగా ఉపాధ్యాయులు తర్ఫీదు చేయాలని ఆదేశించినారు ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రమావత్ రవి ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు కేజీబీవీ ప్రత్యేక అధికారిని విజయలక్ష్మి ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు లక్ష్మయ్య మల్లారెడ్డి సైదులు తదితరులు ఉన్నారు.

# వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాటు అభినందనీయం



**చౌటుప్పల్, మేజర్‌న్యూస్:** గ్రామీణ ప్రాంత విద్యార్థులకు వైద్యసేవలందించాలనే ఉద్దేశంతో దివీస్ పరిశ్రమ యాజమాన్యం వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని అమ్మఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సిహెచ్ విజయలక్ష్మి అన్నారు.మంగళవారం మండలంలోని స్వాములవారి లింగోటం జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలల్లో దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత వైద్యఆరోగ్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో సుమారు 287 మంది విద్యార్థులకు డాక్టర్ జయంత్, డాక్టర్ శివ పర్యవేక్షణలో విద్యార్థులకు వైద్యపరీక్షలు చేసి ఔషదాలు అందజేశారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం రెడ్డి, ఉపాధ్యాయులు, వైద్యసిబ్బంది,దివీస్ ప్రతినిధులు ఎస్ సాయికృష్ణ,జి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# అందెశ్రీ మరణం తీరని లోటు




**చౌటుప్పల్, మేజర్ న్యూస్** : అందె శ్రీ తన రచనలతో తెలంగాణ సమాజాన్ని జాగృతం చేశారని యువజన కాంగ్రెస్ మండల కమిటీ అధ్యక్షుడు రాచకొండ భార్గవ్ పేర్కొన్నారు.మంగళవారం స్థానిక బస్టాండ్ ఆవరణంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రజా కవి రాష్ట్ర గీతా రచయిత డాక్టర్ అందెశ్రీ చిత్రపటానికి రాచకొండ భార్గవ్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర గీత రచయిత డాక్టర్ అందెశ్రీ మరణం తీరనిలోటని అన్నారు. తెలంగాణ నలుమూలల సుపరిచితం ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన కవిత్వాల ద్వారా నిరంతరం సజీవంగానే ఉంటారని తెలిపారు.కార్యక్రమంలో జవహర్ బాలమంచి కోఆర్డినేటర్ పెద్దగోని రమేష్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చింతల రాజు, మండల ఉపాధ్యక్షుడు చౌట లింగస్వామి, ప్రధాన కార్యదర్శులు వర్కాల రాము,ఆవుల రాజు,పబ్బతి వెంకటేష్, చింతల శివప్రసాద్, మలిగే మల్లేష్, తూర్పునూరి రవి, లింగస్వామి, ఊదరి శ్రీనివాస్,బోయ సంపత్, బోయ నవీన్, డాకోజు అజయ్, ఎర్ర శ్రవణ్, దిలీప్, తిరుమల్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల వైద్యానికి అండగా సీఎం సహాయనిధి



**చౌటుప్పల్, మేజర్ న్యూస్ :**పేదల ఆరోగ్య సంరక్షణలో సీఎం సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) కీలకపాత్ర పోషిస్తోందని శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం అన్నారు. మంగళవారం చౌటుప్పల్, నారాయణపురం లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నెల్లికంటి సత్యం మాట్లాడుతూ..ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించేందుకు కృషి చేస్తోంది. సీఎం సహాయనిధి రాజకీయాలకు అతీతంగా అందరికీ అందుబాటులో ఉంది. అవసరమైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని సూచించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి, పట్టణ శాఖ కార్యదర్శి పగ్గిళ్ళ మోహన్ రెడ్డి, ఉడత రామలింగం, కొండూరు వెంకటేష్, రొండి నరసింహ,టంగుటూరి రాములు, రోషణగారి అంజయ్య, బత్తుల సుధాకర్, నీల బిక్షపతి పాల్గొన్నారు.

# బాల్యవివాహాలు చట్టపరంగా నేరం




**మునుగోడు,మేజర్ న్యూస్:**బాల్యవివాహాలు చట్టపరంగా నేరం అని అశ్రీత ఎన్జీవో సంస్థ సోషల్ వర్కర్ ధనమ్మ అన్నారు. మంగళవారం మండలంలోని కొంపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులచే బాల్యవివాహాల నిర్మూలనకై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ర్యాలీలో పాల్గొని విద్యార్థులు బాల్యవివాహం సమాజానికి ముప్పు, చదువుతోనే అభివృద్ధి,బాలికా శక్తి దేశ శక్తి వంటి నినాదాలతో గ్రామ వీధుల్లో నినాదాలు చేస్తూ ప్రజల్లో చైతన్యం కలిగించారు.తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వారికి విద్యా అవకాశాలు కల్పించాలని సూచించారు. ప్రతి బాలిక చదువుతో ఎదగడం ద్వారానే సమాజం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.ఈ ర్యాలీలో స్కూల్ అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మొగుదాల శ్యామల, ప్రధానోపాధ్యాయులు జాల బాలరాజు, పీఈటీ సుధాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి

**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:**
పట్టణంలోని స్థానిక ఖదీమ్ జామియా ఇస్లామీ అరబియా పాఠశాలలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు ఇక్బాల్ చౌదరి మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్వతంత్ర సమరయోధుడు నిజమైన దేశభక్తుడు అని వారు ఈ సందర్భంగా అన్నారు. మౌలానా అజాద్ స్వతంత్ర భారత దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా దేశంలో బలమైన విద్య వ్యవస్థను పునాదివేశారని ఇది ఇప్పటికీ కూడా విద్య అభివృద్ధికి మరియు విద్యను ప్రోత్సహించడంలో కీలకంగా మారిందని. అన్నారు తొలి విద్యాశాఖ మంత్రిగా ఆజాద్ చేసిన సేవలు మరువలేనిది అని గుర్తు చేశారు. మౌలానా ఆజాద్ దేశంలో యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ఏర్పాటు చేశారు. విద్యాభివృద్ధికి చేసిన కృషికి గాను మౌలానా ఆజాద్ జయంతి రోజును జాతీయ విద్యా దినోత్సవం గా జరుపుకుంటున్నారని తెలిపారు విద్యార్థులు మౌలానా ఆజాద్ అడుగుజాడల్లో నడిచి కష్టపడి అంకితభావంతో చదివి దేశ అభివృద్ధికి పాటుపడాలని వారు ఈ సందర్భంగా కోరారు. మౌలానా అజాద్ చేసిన సేవలకు గాను వారికి భారత ప్రభుత్వం దేశ అత్యున్నత భారత రత్న అవార్డు కూడా అందించాలని వారు ఈసందర్భంగా కోరారు ఈ కార్యక్రమంలో స్కూల్



కమిటీ గౌరవ అధ్యక్షులు ముస్తాక్ చౌదరి, అత ఉర్ రెహమాన్, గౌరవ సలహాదారులు అబ్దుల్ మతీన్, ఉపాధ్యక్షులు ముస్తఫా ఖాదిరి, ప్రధాన కార్యదర్శి కాజమ్ అహ్మద్, కార్యదర్శులు ఇగ్బాల్ అహ్మద్ అబ్దుల్ గఫ్ఫార్, సభ్యులు మొహమ్మద్ ముస్తఫా, ఉస్మాన్ చౌదరి, సుజావద్దీన్, హసనుద్దీన్,

# కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**-విద్యార్థులతో మాటముచ్చట**
**-ధాన్యం కొనుగోలు కేంద్రాల తనిఖీ**
**-100% ఉత్తీర్ణతకు విద్యార్థులు కృషి చేయాలి**



తిరుమలగిరి మేజర్ న్యూస్: తిరుమలగిరి మండల కేంద్రంలో సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అకస్మికంగా పర్యటించారు. తిరుమలగిరి మండలం లోని తొండ,కోక్యనాయక్ తండా గ్రామాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలులో రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ధాన్యం నిర్ణిత తేమశాతం ఉండే విధంగా ఆరబెట్టాలని రైతులకు సూచించారు. అనంతరం తిరుమలగిరి జిల్లా పరిషత్ పాఠశాలలో 10 వ తరగతి విద్యార్థులతో ఫైనల్ ఎగ్జామ్స్ ప్రిపరేషన్ గురించి ముచ్చటించారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. అందులో భాగంగా కళాశాలకు నూతన భవన నిర్మాణం పూర్తయ్యే వరకు కళాశాలకు అదనపు గదుల ఏర్పాటుకి కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. కళాశాల విద్యార్థులతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరు 100% ఉత్తీర్ణత సాధించాలని మరియు విద్యార్థులు ఉన్నత స్థానానికి ఎద గాలని, సమాజ భవితం విద్యార్థుల మీదనే ఉన్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బి హరి ప్రసాద్, ఎంపిడిఓ లాజర్, ఎంఈఓ శాంతయ్య, కాలేజీ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు,అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చెరువుగట్టు దేవాలయంలో ప్రత్యేక పూజలు



**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్ :**కార్తీక మాసం పవిత్ర సోమవారం సందర్భంగా నార్కట్ పల్లి మండలంచెరువుగట్టు గ్రామంలోని ప్రసిద్ధి గల దేవాలయంలో శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టే మల్లికార్జున్ రెడ్డి దంపతులు, చెరువుగట్టు మాజీ సర్పంచ్ మల్ల బాలకృష్ణ, రమణ దంపతులు పాల్గొన్నారు.

# నిత్యవసర సరుకులు అందజేత



చౌటుప్పల్, మేజర్ న్యూస్: పట్టణ పరిధి లక్కారం గ్రామానికి చెందిన రాచకొండ సతీష్ చారి ఇటీవల అకాల మరణం చెందారు. మంగళవారం నిరుపేద కుటుంబాన్ని పరామర్శించి మానవతా దృక్పథంతో క్వింటాల్ బియ్యం, 5 కిలోల నూనె నిత్యవసర సరుకులను కానుగు బాలరాజు, గుండెబోయిన వెంకటేష్ యాదవ్ కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో ఎస్.కె సయ్యద్, కానుగు శివకుమార్, రాచకొండ చిరంజీవి చారి, వేణు పంతులు, శ్రీధర్ చారి,దేశెట్ల స్వామి, భాస్కర్ పంతులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించాలని వినతి



**హుజూర్ నగర్ టౌన్ ,మేజర్ న్యూస్:**హుజూర్నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 15, 16 వార్డులలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిన్నం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆయా వార్డులకు చెందిన ప్రజలతో కలిసి మున్సిపల్ కమిషనర్ కే. శ్రీనివాసరెడ్డికి మంగళవారం వినతి పత్రం అందజే శారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... హుజూర్నగర్ పట్టణంలోని 15, 16 వార్డు ల మీదుగా ఈద్గా, మహాప్రస్థానం లకు వెళ్లే ప్రజలకు, వ్యవసాయ భూములకు వెళ్లే రైతులకు ఇబ్బందిగా ఉన్నటువంటి డ్రైనేజీ సిసిరోడ్ల నిర్మాణాలను పూర్తిచేయాలని కోరారు. చిన్నాచితక వర్షం పడినప్పుడల్లా చిన్నం శ్రీనివాసరావు మిల్లు ముందు ఉన్నటువంటి డ్రైనేజీ పొంగిపొర్లి మురుగునీరు బజారు అంతా వ్యాపించి తీవ్రదుర్భంధం వెదజల్లడంతోపాటు, మురునీరు ఇంట్లో చేరి సీజనల్ వ్యాధులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే తమ సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నక్క నరేష్ గౌడ్, కోలపూడి యోహాను, బద్దుల కృష్ణ, పొనుగుపాటి శ్రీదేవి, వడ్లానపు శ్రీను, పొనుగుపాటి మాధవరావు, చిన్నం సురేష్, బంటు శ్రీదేవి, నక్క సుజాత, నక్క శ్రీను, నక్కా శైలజ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను పరిష్కరించాలి




**చౌటుప్పల్, మేజర్ న్యూస్:** పట్టణ, మండలంలోని ప్రజా సమస్యల పరిష్కరించాలని, భూ నిర్వాసితులకు న్యాయం చేకూరాలని, తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సిపి(ఐ)ఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బూరుగు కృష్ణారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణ కేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో సిపిఐఎం పార్టీ చేపడుతున్న ప్రజా సమస్యల సర్వే పై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల కురిసిన వర్షాలకు తోటి రోడ్లు డ్రైనేజీలు అస్తవ్యస్తంగా తయారయ్యాయని తక్షణమే నిర్మించాలని తెలిపారు. ధాన్యం తరడం చేత ప్రభుత్వం కొనుగోలు చేయడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు, తక్షణమే రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంది అని అన్నారు. త్రిబుల్ ఆర్ భూ నిర్వాసితుల నోటీసుల పేరుతో అధికారులు బెదిరిస్తున్నారని, మార్కెట్ ధరలు ఇచ్చి రైతులను కాపాడాలని కోరారు. సమావేశంలో సిపిఐఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం.డి పాషా, గంగాదేవి సైదులు, రాగిరి కిష్టయ్య, గోశిక కరుణాకర్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు చీర్క సంజీవరెడ్డి,తడక మోహన్,బోయ యాదయ్య,చింతల సుదర్శన్,పల్లె మధు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రాజగోపాల్ రెడ్డి సేవలు వెలకట్టలేనివి

**చౌటుప్పల్, మేజర్ న్యూస్ :** నియోజకవర్గ వ్యాప్తంగా చేస్తున్న మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సేవలు వెలకట్ట లేనివని యువజనకాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ సభ్యురాలి పెద్దగోని మౌనిక గౌడ్ కొనియాడారు. ఆమె మాట్లాడుతూ..నియోజకవర్గ వ్యాప్తంగా కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు సేవా కార్యక్రమాలపై సేవ చేయడంలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి కి దీటుగా ఎవరూ లేరని అన్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేస్తున్న సేవలు వెలకట్టలేనివని ఆమె తెలిపారు. నిరంతరం ప్రజాసేవలో ఉంటూ ప్రజల సమస్యలపై పోరాడుతున్న నిత్య ప్రజా సేవకుడు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి అని పేర్కొన్నారు.



# శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామికి సుప్రభాత సేవ

**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:**
స్వర్ణ గిరి దివ్య క్షేత్రంలో మంగళవారం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది అనంతరం స్వామివారికి సుప్రభాత సేవ నిర్వహించి స్వామివారి నిత్య కళ్యాణం అర్చక స్వాములు అంగరంగ వైభవంగా నిర్వహించారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కల్యాణాన్ని కనులారా తిలకించి ఆనంద పరవశలైనారు మంగళవారం స్వామివారిని పలువురు ప్రముఖులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దర్శించుకున్నారు.

